మహబూబ్‌నగర్ బస్టాండ్‌లో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

కిక్కిరిసిన ప్రయాణ ప్రాంగణం

- బస్సుల్లేక ఇబ్బందులు పడిన ప్రయాణికులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 20 : రాఖీ పండుగను పురస్కరించుకొని సొంతూళ్లకు వచ్చి తిరుగు ప్రయాణంతో మహబూబ్‌నగర్ ఆర్టీసీ బస్టాండ్ కిటకిటలాడింది. సరైన బస్సులు లేక హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సివచ్చింది. రోడ్లు, బస్టాండ్ ప్రజలతో నిండిపోయాయి. ఒవైపు వర్షం, మరోవైపు ఏ బస్సు చూసినా ఫుల్ అయి వస్తుండడంతో సీట్ల కోసం పోటీపడుతూ.. తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరసగా మూడు రోజులు సెలవులు, అందులో రాఖీ పండుగ రావడంతో గత మూడు రోజుల నుంచి అదనంగా బస్సులు నడిపించామని, ఎప్పటికప్పుడు రద్దీకనుగుణంగా బస్సులను నడిపిస్తున్నామని ఆర్ఎం శ్రీదేవి తెలిపారు.

కిటికిలోంచి బస్సు ఎక్కుతున్న ప్రయాణికుడు

ఎస్పీకి రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు

ఎస్పీకి రాఖీ కడుతున్న బ్రహ్మకుమారి

నారాయణపేట, ఆగస్టు 20 : ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఎస్పీ యోగేశ్‌గౌతమ్‌కు బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నదమ్ములకు అనురాగంతో చేతికి రక్షాబంధనాన్ని కట్టడం జరుగుతుందన్నారు. రక్షాబంధన్ పండుగ సోదర భావానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అనంతరం పోలీస్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టి మిఠాయిలు పంచి పెట్టారు.

బాధిత కుటుంబానికి చిట్టెం పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, ఆగస్టు 20: విహారయాత్రకు వెళ్లి రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన అమృత్‌గౌడ్ మృతదేహానికి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాళులర్పించారు. మంగళవారం పట్టణంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములుగౌడ్ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

పోచమ్మతల్లికి పూజలు చేస్తున్న ఎర్రశేఖర్

జడ్చర్ల, ఆగస్టు 20 : జడ్చర్ల మున్సిపాలిటీలోని మంగళవారం పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో పోతరాజుల విన్యాసాలు, సిగసత్తుల చిందులతో అందరినీ ఆకట్టుకున్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదుకు స్పందన

సభ్యత్వ నమోదును చేయిస్తున్న నేతలు

ఊట్కూర్, ఆగస్టు 20: మండలంలోని చిన్నపొర్ల, పెద్దపొర్ల, పులిమామిడి, ఎడవెల్లి, కొల్లూరు గ్రామాల్లో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పీఆర్‌టీయూటీఎస్ సభ్యత్వ నమోదును మంగళవారం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి జనార్దన్‌రెడ్డి ప్రారంభించారు. సభ్యత్వ నమోదుకు ఉపాధ్యాయుల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, భాస్కర్, అనిల్‌కుమార్, సబాసుల్తాన, ఫజల్ పాల్గొన్నారు.

భారీగా ఇసుక డంపులు సీజ్

మాగనూరు, ఆగస్టు 20: మాగనూరు శివారులోని ఓ పొలంలో ఇసుక డంపు (20ట్రిప్పర్లకు పైనే)ను గుర్తించి అధికారులు సీజ్ చేశారు. ఎస్సై అశోక్‌బాబు తెలిపిన వివరాలు ఇలా.. మక్తల్‌కు చెందిన సీఎన్ మూర్తి అనే వ్యక్తికి చెందిన సుమారు 20ట్రిప్పర్లకు పైనే ఇసుక డంపులపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి, స్వాధీనం చేసుకుని రెవెన్యూ అధికారి ఆర్ఐ శ్రీశైలానికి అప్పగించినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

FARM PLOTS SALE
★బాలానగర్ జడ్చర్ల బెంగళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో & యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి।। 7780483434.
NT-332573

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325792-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

జిల్లాలో దంచికొట్టిన వాన

- జడ్చర్ల, మక్తల్ ప్రాంతాల్లో జలమయమైన రోడ్లు
- ప్రభుత్వ దవాఖాన ఆవరణలోకి చేరిన వర్షపునీర్లు
- ఇబ్బందిపడ్డ వాహనదారులు

జడ్చర్ల–నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై చేరిన వర్షపు నీరు

జడ్చర్ల, ఆగస్టు 20 : జడ్చర్ల మండలంలో మంగళవారం ఉదయం భారీవర్షం కురిసింది. దీంతో జడ్చర్ల మున్సిపాలిటీలోని డ్రైనేజీలు పొంగిపొర్లాయి. వర్షపునీరంతా రోడ్లపై పారడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. ముఖ్యంగా జడ్చర్ల పాతబజార్, పెద్దగుట్ట, పద్మావతీకాలనీ, తాలూకా క్లబ్ ప్రాంతంలోని నీళ్లన్నీ నల్లకుంట కాల్వలోకి చేరి జడ్చర్ల– నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై మోకాళ్ల లోతులో నిలిచాయి. ప్రధాన రహదారిపై నుంచి వెళ్లే పాదచారులు నడుములోతు నీటిలో నుంచే నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

వందపడకల ఆసుపత్రిలోకి చేరిన వర్షపునీరు

మంగళవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి జడ్చర్ల లోని ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రి ఆవరణలోకి చేరి చెరువులా తయారైంది. దాంతో ఆసుపత్రికి వచ్చే రోగులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న జడ్చర్ల తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఇరిగేషన్ అధికారులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రకళ ఆసుపత్రిని పరిశీలించారు. బయటినీళ్లు లోపలకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులకు తాసీల్దార్ సూచించారు.

కొద్దిపాటి వర్షానికే రోడ్డుపైకి చేరుతున్న నీరు

జడ్చర్ల మున్సిపాటీలో కొద్దిపాటి వర్షం కురిస్తే ఆ నీరంతా ప్రధానరహదారిపై చేరి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నా పాలకులు, మున్సిపల్ అధికారులు పట్టనట్టు ఉంటున్నారు. పైభాగం నుంచి అధికమొత్తంలో నీళ్లు ఒకే కాల్వ ద్వారా కిందకు వెళ్లడం జరుగుతుంది. అయితే జడ్చర్ల–నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారి దగ్గర ఉన్న మురుగుకాల్వ చిన్నగా ఉండడంతో అదినిండుకోవడం వలన నీళ్లు రోడ్డుపైకి వస్తున్నాయి. కొన్నేళ్లుగా ఇలానే జరుగుతున్నా మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీ శివారులో ఆలూరు రోడ్డులోని రైల్వే అండర్‌బ్రిడ్జి దగ్గర వర్షపునీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కోతకు గురైన లెఫ్ట్ కెనాల్

మక్తల్ ఆగస్టు 20 : నాణ్యత లేని పనులు చేయడంవల్ల చిన్నపాటి వర్షం కురిస్తే భీమా కెనాల్ కోతకు గురై వందల ఎకరాల పంట నీట మునుగుతుంది.మక్తల్ సంగంబండ పెద్ద వాగుపై నిర్మించిన చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్ రిజయర్‌లో లెవెల్ లెప్ట కెనాల్ ఇటీవలే రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రిలు వచ్చి ప్రారంభించారు. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తామే నిధులు తెచ్చి రిజర్వాయర్‌ను నిర్మించినట్లు గొప్పలు చెప్పి నాణ్యత లేని పనులు చేయించారు. కొద్దిపాటి వర్షానికి కెనాల్ కోతకు గురై వందల ఎకరాలు నీట మునుగుతుండడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లెప్ట కెనాల్ ద్వారా మక్తల్ మండలంలోని గుర్లపల్లి, వనయకుంట, దాసరిదొడ్డి, మాగనూర్ మండలంలోని మాగనూర్, ఓబుల్లాపూర్, వడ్వాట్ గ్రామాల చెరువులు నింపడంతో పాటు 5900 ఎకరాల సాగునీరు అందివ్వాలనే ఉద్దేశంతో లెప్ట కెనాల్ ను రూపొందించారు. పనులు నాసిరకం చెయ్యడం వల్ల కాలువ కోతకు గురై వందల ఎకారాల్లో పంటలు నీటి మునిగి రైతులకు భారీ నష్టం ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాల్వలకు మరమ్మతులు నిర్వహించాలని రైతులు కోరుతున్నారు.


ఆలూరు వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలో చేరిన వర్షపు నీరు

మక్తల్ సమీపంలో కోతకు గురైన లెఫ్ట్ లెవెల్ కెనాల్

నేడు బందుకు పిలుపు

మహబూబ్‌నగర్ అర్బన్, ఆగస్టు 20 : సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును వ్యతిరేకిస్తు ఎస్సీ పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం బంద్ పాటించాలని నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం అంబేద్కర్ కళాభవనంలో సమావేశం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీన సుప్రీంకోర్టు రాజ్యంగానికి విరుద్ధమైన తీర్పు ఇచ్చిందని, అదే తీర్పు 2004లో ఐదుగురుతో కూడిన ధర్మాసనం ఎస్సీ, ఎస్టీల ఉపకులాల వర్గీకరణ సాధ్యంకాదని చెప్పిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి నర్సింహయ్య, మాలల చైతన్య వ్యవస్థాపక అధ్యక్షుడు కేశవులు, వెంకటస్వామి, యాదయ్య, గోపాల్ పాల్గొన్నారు.

పేట అదనపు కలెక్టర్ బదిలీ

నారాయణపేట, ఆగస్టు 20 : నారాయణపేట జిల్లా లోకల్ బాడి అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌ను హెచ్ ఎండబ్ల్యూఎస్ అండ్ ఎస్‌బీ హైదరాబాద్ ఎక్సిక్యూటివ్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2020 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన మయాంక్ మిట్టల్ కరీంనగర్ జిల్లాలో ట్రైనీ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించి 23 నవంబర్ 2022న నారాయణపేట జిల్లా లోకల్ బాడీ అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. మంగళవారం పలువురు ఐఏఎస్‌ల బదిలీల్లో భాగంగా ఆయన బదిలీ అయ్యారు.

చక్రాపూర్‌లో బోనాల పండుగ

మూసాపేట, ఆగస్టు 20 : మండలంలోని చక్రాపూర్ గ్రామంలో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళల పూనకాలు, పోతురాజు నృత్యాల మధ్య అంగరంగ వైభవంగా బోనాలు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

తాగు నీటి సమస్యకు పరిష్కారం

ధన్వాడ, ఆగస్టు 20 : మండలంలోని మందిపల్లి ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యపై ధర్మసమాజ్ పార్టీ నాయకులు మల్లికార్జున్ స్పందించి 100 లీటర్ల మినరల్ వాటర్ ట్యాంకును అందజేశారు. వీరికి ఉపాధ్యాయుడు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యాక్రమంలో ఆ పార్టీ నాయకులు నరేశ్, రమేశ్, కృష్ణ, నర్సింహులు, కడపయ్య, వెంకటయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలే

గద్వాల అర్బన్, ఆగస్టు 20: ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి సిద్దప్ప హెచ్చరించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో వడ్డేపల్లి, రాజోలి, అయిజ పీహెచ్‌సీలలో పని చేస్తున్న సిబ్బందితో సమీక్ష నిర్వహించి, విధుల విషయంలో ఆరా తీశారు. అలసత్వం వహించే వారిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోసారి తప్పిదాలు జరుగకూడదని హెచ్చరించారు. కార్యక్రమంలో అధికారులు రాజు, రిజ్వానా తన్వీర్, ప్రసూన రాణి తదితరులు ఉన్నారు.

టెక్స్‌టైల్ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు

నారాయణపేట, ఆగస్టు 20 : టెక్స్ టైల్ కోర్సుల ద్వారా యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని టెస్కో ఓఎస్‌డీ రతన్‌కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని కలెక్టర్ కార్యాలయంలో పేట, మహబూబ్‌నగర్, కోస్గి ప్రాంతాలకు చెందిన యువత, సహకార సంఘాల అధ్యక్షులు, మాస్టర్ వీవర్లు, చేనేత కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్స్ టైల్ రంగంలో రాణించేందుకు ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించే డిప్లొమా కోర్సుల్లో చేరేందుకు ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చేనేత జౌళి అభివృద్ధి అధికారులు సంతోష్‌కుమార్, బాబు పాల్గొన్నారు.

ఘనంగా రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

అఖండ జ్యోతి ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

నారాయణపేట, ఆగస్టు 20 : పట్టణంలోని పరిమళాపురంలో ఉన్న గురు రాఘవేంద్రస్వామి ఆలయంలో స్వామి వారి 353వ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పూర్వారాధన కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రభాతం, నిర్మల్యం, పంచామృతాభిషేకం, మహాపూజ, తులసి అర్చన, అష్టోత్తర పారాయణం, మహానైవేద్యం, అష్టోదకం, అలంకారపంక్తి, భజన, పల్లకీసేవ, డోలోత్సవం, మహామంగళహారతి, సర్వసేవ, సర్వదర్శనం, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. జ్యోతిష్య పండితులు విద్వాన్ అనిల్ దేశాయ్ భక్తులకు ధార్మిక ప్రవచనం చేశారు. కార్యక్రమంలో అర్చకులు నర్సింహాచారి, ధరణిధర్, శేషు, నర్సింహ, నారాయణరావు, వేణు, ప్రహ్లాద్, ప్రసాద్, రాఘవేంద్రసేవా సమితి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

అఖండ జ్యోతి ఊరేగింపు

నారాయణపేట టౌన్, ఆగస్టు 20 : నారాయణపేటలోని బ్రాహ్మణవాడి తొగుట వీర క్షత్రీయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం చౌడేశ్వరీ మాత అఖండ జ్యోతి ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు మేళతాళాలు, భజన కీర్తల మధ్య ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో తొగుట వీర క్షత్రీయ సంఘం సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

నారాయణగురుకు ఘన నివాళి

జడ్చర్ల, ఆగస్టు 20 : కులతత్వానికి, అంటరానితనానికి బలి అవుతున్న అణగారిన ప్రజల జీవితాల్లో మార్పునకు నాంది పలికిన గొప్ప సంఘ సంస్కర్త నారాయణ గురు 168వ జయంతి వేడుకలను మంగళవారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ గురు చిత్రపటానికి బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీసేన మండల ప్రధానకార్యదర్శి విజయకుమార్, గోపాల్, భీంరాజ్, ప్రతాప్‌రెడ్డి, వెంకటేశ్, శ్రీనివాస్, రాములు, జాని, రాధాకృష్ణ, తదితరులు ఉన్నారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విద్యార్థినులకు పుస్తకాలు అందజేస్తున్న ప్రిన్సిపాల్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఆగస్టు 20 : మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డేను ఘనంగా నిర్వహించారు. 2021–24 బీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు చేపట్టిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజేంద్రప్రసాద్ హాజరై విద్యార్థినులు ఉన్నతంగా ఎదగాలని సూచించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించడం ఎంతో అభినందనీయం, ఉత్తమ ఫలితాలతోపాటు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థినులు హెచ్.జబీన్, అంజుమ్‌బేగం, సబాషరీన్ తదితరులకు పుస్తకాలు బహుకరించి అభినందించారు. కార్యక్రమాల్లో వైస్ ప్రిన్సిపాల్ డా.అమీనా ముంతాజ్ జహాన్, అధ్యాపకులు అమీనాషరీఫ్, డా.సనాబజీన్, డా.ఫాతిమాఆస్మా, హుమాన్‌బిన్, శివశంకర్ పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి

మక్తల్, ఆగస్టు 20: నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్న మక్తల్ సమీపంలోని దండు క్రాస్‌రోడ్డు, గొల్లపల్లి క్రాస్‌రోడ్డు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి నేషనల్ హైవే అథారిటీ డీఈ నాగమణిని కోరారు. మంగళవారం వారు ఈ రెండు ప్రాంతాలను పరిశీలించారు. స్పీడ్ బ్రేకర్ల గురించి ఎమ్మెల్యే ప్రస్తావించడంతో డీఈ మాట్లాడుతూ రెండు ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటుతో పాటు స్పీడ్ లిమిట్ బోర్డులు కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఈ శాలిని, సీఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టీబీ నిర్ధారణ వైద్య శిబిరం

నవాబ్‌పేట, ఆగస్టు 20 : మండలంలోని యన్మన్‌గండ్ల ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో అనుమానితులకు మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. 113 మంది అనుమానితులకు ఎక్స్‌రే తీయించి, 23 మందికి కళ్ల పరీక్షలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది జయశీల, భవానీసింగ్, శ్రీనివాస్, బాలరాజు, రాజు, పంచాయతీ కార్యదర్శి సుష్మ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఏఈవోకు సన్మానం

ఊట్కూర్, ఆగస్టు 20: బదిలీపై వెళ్తున్న ఎడవెల్లి ఏఈవో కల్పనను మంగళవారం గ్రామస్తులు శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏఈవో రైతులకు అందించిన సేవలను, విధుల పట్ల అంకితభావాన్ని గ్రామస్తులు కొనియాడారు. అలాగే మండలంలోని పెద్దజట్రం నూతన ఏఈవోగా బాధ్యతలు స్వీకరించిన స్వప్నను మాజీ ఎంపీటీసీ కిరణ్ ఆధ్వర్యంలో సత్కరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మరికల్ రైతు వేదికలో చోరీ

నవాబ్‌పేట, ఆగస్టు 20 : మండలంలోని మరికల్ రైతు వేదికలో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు ఎస్సై విక్రం తెలిపారు. ఎస్సై కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మరికల్ రైతు వేదిక ప్రధాన డోరు తాళాన్ని అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులోని కంప్యూటర్ మానిటర్, సీపీయూ, కీబోర్డు, మౌస్, పబ్లిక్ అడ్రస్ సిస్టం స్పీకర్, కేబుల్స్ తదితర సామగ్రిని అపహరించారు. చోరీకి గురైన వస్తువుల విలువ సుమారుగా రూ.లక్ష ఉంటుందని వివరించారు. మరికల్ క్లస్టర్ ఏఈవో భావన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రం తెలిపారు.

డీసీఎం ఢీకొని యువకుడికి గాయాలు

దేవరకద్ర, ఆగస్టు 20 : అంతర్రాష్ట్ర రహదారిపై ఆగి ఉన్న డీసీఎంను డీకొట్టగా యువకుడికి గాయాలైన ఘటన మంగళవారం సాయంత్రం దేవరకద్ర సమీపంలో చోటు చేసుకున్నది. మండలంలోని బల్యాపల్లికి చెందిన హన్మంతు బైకిపై మహబూబ్‌నగర్ వెళ్తుండగా దేవరకద్ర సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో యువకుడికి బలమైన గాయాలు కావడంతో ఆ సమయంలో అటుగా వెళ్తున్న స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి తన వాహనాన్ని ఆపి యువకుడిని దేవరకద్ర దవాఖానకు ఆటోలో పంపించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం యువకుడిని జిల్లా దవాఖానకు తరలించారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎంపీ

మద్దూర్ (కొత్తపల్లి)ఆగస్టు 20 : మండలంలోని నాగంపల్లిలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ హాజరై ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మండల నాయకుడు సిపిరి వెంకటయ్యతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

రుణమాఫీకి భారీగా దరఖాస్తులు

మహ్మదాబాద్, ఆగస్టు 20 : రుణమాఫీ వర్తించని రైతులు వ్యవసాయ కార్యాలయం వద్ద బారులు తీరారు. మండలంలో రుణమాఫీ వర్తించిన వారి సంఖ్య 3800 ఉండగా ఇంకా 50 శాతం మందికి వర్తించకపోవడంతో మంగళవారం 70 మందికిపైగా రైతులు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే అందులో చాలా మంది ఆధార్ నెంబర్లు సరిగా లేకపోవడం, రేషన్‌కార్డులో పేరు లేకపోవడం తదితర కారణాల వల్ల రుణమాఫీ జాబితాలో పేర్లు రాలేదని, తిరిగి ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు ఏవో నరేందర్ తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మరికల్, ఆగస్టు 20: మండల కేంద్రానికి చెందిన నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె అంత్యక్రియల నిమిత్తం మంగళవారం మల్లికార్జున కురుమ సంఘం నాయకులు కుటుంబ సభ్యులకు రూ.66వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బొండాల మల్లేశ్‌తోపాటు కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పర్ణికారెడ్డి జన్మదినం

మరికల్/దామరగిద్ద/ధన్వాడ, ఆగస్టు 20 : నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం మండలకేంద్రంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం ర్యాలీగా నారాయణపేటకు బయలుదేరారు. దామరగిద్ద మండలకేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే పర్ణికారెడ్డి జన్మదినాన్ని మంగళవారం జరుపుకొన్నారు. ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి జన్మదిన వేడుకలు ధన్వాడ మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు.

లే-అవుట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

భూత్పూర్, ఆగస్టు 20 : పట్టణ పరిధిలో 2020 సంవత్సరంలో లే–అవుట్ల పర్మిషన్లకు దరఖాస్తు చేసుకున్న ప్లాట్లను అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ పరిశీలించారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని భూత్పూర్, అమిస్తాపూర్ గ్రామాల్లో రెగ్యులరైజేషన్‌కు దరఖాస్తు చేసుకున్న ప్లాట్లను ఆయన పరిశీలించారు. ఆయన వెంట కమిషనర్ సురేందర్‌రెడ్డి, ఆర్ఐలు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట, ఆగస్టు 20 : మహిళాభివృద్ధి అండ్ శిశు సంక్షేమ శాఖ నారాయణపేట ఆధ్వర్యంలో ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డు 2025 కోసం అర్హులైన చిన్నారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమాధికారిణి జయ మంగళవారం ప్రకటనలో తెలిపారు. 5 నుంచి 18 ఏండ్లలోపు వయస్సు ఉండి ఆవిష్కరణలు, క్రీడలు, సామాజిక సేవ, శాస్త్ర సాంకేతికం, పర్యావరణం, కళలు, సంస్కృతి తదితర రంగాలలో ప్రతిభ కనబరిచిన బాల బాలికలు అర్హులన్నారు. ఆసక్తి గల బాల బాలికలు ఈనెల 31లోపు http://awards.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కంటి పరీక్షలు చేసుకోవాలి

నారాయణపేట టౌన్, ఆగస్టు 20 : విద్యార్థులు కంటి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి పరీక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కంటిలో ఉన్న దృష్టి లోపాలను కంటి పరీక్షల ద్వారా తెలుసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఐదు నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి, హెచ్ఎం వేణుగోపాల్, వైద్యులు సాయిరాం, రాఘవ